విశాలాంధ్ర
➔ విశాఖపట్నం
➔ అనకాపల్లి
➔ అల్లూరి సీతారామరాజు

వాసుపల్లిని అధిక మెజారిటీతో గెలిపించాలి

టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: దక్షిణ నియోజకవర్గంలో మళ్లీ వాసుపల్లిని అధిక మెజారిటీతో గెలిపించాలని టీటీడీ చైర్మన్, వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. మద్దిలపాలెంలో పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన వైసీపీ దక్షిణ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. బూత్ స్థాయిలో టీడీపీ నమోదు చేయిస్తున్న దొంగ ఓట్లను అడ్డుకుని ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అవినీతికి తావులేకుండా పథకాలు అందిస్తున్న వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిపై చంద్రబాబు, పవన్ కల్యాణ్, పచ్చ మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మితే రాష్ట్రంలోని కోట్లాది మంది పేద ప్రజానీకం పథకాలకు దూరమైపోతారన్నారు. పార్టీలో అంతర్గత సమస్యలుంటే నాలుగు గోడల మధ్య చర్చిద్దామని, దాని కోసం తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి పార్టీ కేడర్ చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, మాజీ శాసన సభ్యులు తైనాల విజయ్ కుమార్, రహిమాన్, వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లు సీతంరాజు సుధాకర్, కోలా గురువులు, తదితరులు పాల్గొన్నారు.

ఆ భూమిపై రైతులకు హక్కులేదు

విశాలాంధ్ర - కె.కోటపాడు: జిరాయితీ భూమి కబ్జాకు ప్రయత్నం చేస్తున్నారని వచ్చే వార్తలపై ఏమాత్రం నిజం లేదని కె.సంతపాలెం సర్పంచ్ చల్లా మంగ ఖండించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తన భర్త అయిన చల్లా సింహాద్రి నాయుడుపై వచ్చిన ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదని అన్నారు. కేవలం రాజకీయ లబ్ది పొందేందుకే మా పై ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. కె.సంతపాలెం పంచా యతీ పరిధిలో 127/67, 18/21, 126/27 సర్వే నెంబర్లో గల సుమారుగా 2 ఎకరాల భూమి గత 100 సంవత్సరాల నుండి నిరుపయోగంగా ఉందని అన్నారు. ఈ స్థలంలో 2016వ సంవత్సరంలో జూనియర్ కళాశాల నిర్మాణం చేసేందుకు పంచాయతీ ద్వారా తీర్మానం చేశామని, కొన్ని కారణాల వలన ఈ జూనియర్ కళాశాలను కె.కోటపాడుకు తరలించడం జరిగిందని, అదే విధంగా ఈ స్థలంలో కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం చేసేందుకు కూడా పంచాయతీ తీర్మానం చేయడం జరిగిందని అన్నారు.

అప్పుడు ఎవరు రాని రైతులు ఇప్పుడు కొత్తగా వచ్చి స్థలాన్ని ఆక్రమిం చేందుకు వారే ప్రయత్నిస్తున్నారని సర్పంచ్ అన్నారు. ఇదే స్థలంలో జగనన్న కాలనీ నిర్మించడం కూడా జరుగుతుందని, మిగిలిన స్థలాన్ని కొందరు ఆక్రమిం చేందుకు ప్రయత్నించేందుకే ఆరోపణలు చేస్తున్నారని ఆమె అన్నారు. నిరుపయోగంగా ఉన్న ఈ స్థలాన్ని గ్రామానికి చెందిన చల్లా రాము కుమారుడు వెంకటరమణ ఆధ్వ ర్యంలో కొందరు ఆక్రమించేందుకు రాత్రికి రాత్రే జెసిబిలు తీసుకొచ్చి స్థలాన్ని చదును చేయిం చేందుకు ప్రయత్నించారని, దీన్ని తాము అడ్డుకున్నామని చెప్పారు. ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ చల్లా వెంకటరమణ, వార్డు మెంబర్లు కొచ్చర్ల గంగా భవానీ, బర్ల కృష్ణవేణి, చల్లా గోవిందరావు, రామ నాయుడు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధి దిశగా కృషి చేయాలి

ఏయూ వీసీ ప్రసాదరెడ్డి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విశ్వవిద్యాలయంలో విద్యతో పాటూ నైపుణ్యాలు అభివృద్ధి ప్రణాళిక చేసుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఏయూ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించిన సైన్స్ కళాశాల విద్యార్థులతో నిర్వ హించిన స్వాగత సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్సిటీలో ఉన్న కాలాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఆన్లైన్ కోర్సులు, పుస్తకాలు చదవడం, నూతన జ్ఞానాన్ని, నైపు ణ్యాలను పొందడానికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి మన రాష్ట్ర యువత ఉపాధిని సృష్టించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నారన్నారు. విశ్వవిద్యాలయంలో అకడమిక్ క్యాలెండరు పటిష్టంగా అమలు చేస్తామన్నారు. కార్యక్ర మంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాసరావు, విభాగాధిపతులు, విభాగ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైయస్సార్ జగనన్న భూహక్కు భూ రక్ష ప్రారంభం

విశాలాంధ్ర - నర్సీపట్నం: ప్రభుత్వ హామీతో కూడిన శాశ్వత భూ హక్కు పత్రం జారీ చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని భూముల రీ సర్వే నర్సీపట్నం మండల డిప్యూటీ తహశీల్దార్ బి.సత్యనారాయణ అన్నారు. నర్సీపట్నం మండలం గబ్బాడ రెవెన్యూ పరిధిలోని రెట్టవానిపాలెం గ్రామంలో వైయస్సార్ జగనన్న భూ హక్కు - భూ రక్ష రీ సర్వే కార్యక్రమం ప్రారంభమైంది. డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ ఫిబ్రవరి నెలాఖరుకు 2 వేల గ్రామాల్లో, మే నెలాఖరు నాటికి 4 వేల గ్రామాల్లో రీ సర్వే పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి, వీఆర్ఓ సింహాచలం, సర్వే బృందం బి.క్రాంతి, ఎంపీటీసీ సభ్యురాలు మాకిరెడ్డి తాతమ్మ, గబ్బాడ సచివాలయ కన్వీనర్లు మాకిరెడ్డి సన్యాసినాయుడు, మాకిరెడ్డి వెంకట నాగలక్ష్మి, మాజీ సర్పంచ్ మాకిరెడ్డి పోతురాజు నాయుడు, సన్యాసినాయుడు, వెంకీ నాయుడు, వైయస్సార్ సేవాదళ్ ప్రతినిధి నానాజీ పాల్గొన్నారు.

రక్తహీనత నివారణపై అవగాహన

విశాలాంధ్ర - పరవాడ: రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ సీడీపీవో లలిత కుమారి సూచించారు. గురువారం ఎంపీడీవో హేమసుందరరావు అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అవగాహన కల్పించారు. బాలికల్లో వచ్చే రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం పోలీసులు, ఏఎన్ఎంలు, ఐసిడిఎస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - మునగపాక: మండలంలో మూలపేట గ్రామ పంచాయతీ పరిధిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు సీతా శ్రీరాముల వారి తీర్థ మహోత్సవం సందర్భంగా బుధవారం గ్రామ సర్పంచ్ బీశెట్టి గంగా అప్పలనాయుడు, పంచాయతీ పాలక వర్గం బట్టలు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ బొడ్డేడ జోష్న, ఆదికుమార్, విశాఖ డెయిరీ అధ్యక్షులు కాండ్రేగుల నాగేశ్వ రరావు, స్కూల్ కమిటీ చైర్మన్ ఆడారి మోహన్‌రావు, గ్రామ పెద్దలు బీశెట్టి పైడికొండ, ఆడారి కాశీరావు, బొడ్డేడ రవికుమార్, ఆడారి ఉదయ్ కుమార్, మొల్లేటి పరమేశ్వరరావు పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన డిప్యూటీ డైరెక్టర్

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలోని పలు పాఠశాలలను పాఠశాల విద్యా శాఖ నుండి డిప్యూటీ డైరెక్టర్ ఎం.వెంకటలక్ష్మి పరిశీలించారు. బోయపాలెం, బొడ్డపాలెం, ఆనందపురం, లోడగలవానిపాలెం, శొంఠ్యాం తదితర పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా బోయ పాలెం పాఠశాలలో విద్యార్థులకు పలు ప్రశ్నలు వేశారు. ఆనందపురం పాఠశాలలో లైబ్రరీ, ల్యాబ్ గదులను పరిశీలించారు. ఆమె వెంట ఎంఈఓ ఎస్.పద్మావతి, ఆయా గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

ఎమ్మెల్యే ముత్తంశెట్టి

విశాలాంధ్ర - కొమ్మాది: రాబోయే ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారని గృహ సారథులు అంటే అది పదవి కాదు బాధ్యత అని పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. గృహసారథుల సమావేశంలో ఆయన మాట్లా డారు. పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్పొ రేటర్‌లు, వార్డు ఇంచార్జ్‌లు, వార్డు ప్రెసిడెంట్‌లు, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - చింతపల్లి: అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని గర్భిణీలు, బాలింతలు, శిశువులు ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.సూర్యలక్ష్మి అన్నారు. గురువారం ఆమె చింతపల్లి మండలంలో నాడు-నేడు ద్వారా నిర్మించబడుతున్న ఐసీడీఎస్ అంగన్వాడి భవన నిర్మాణాలను పరిశీలించారు. అదే క్రమంలో బొర్రి, వాముగడ్డ, అంతర్ల అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపరిం డెండెంట్ రామచంద్రమూర్తి, ఇన్‌చార్జ్ సీడీపీఓ రమ్య, సూపర్వైజర్ గౌహరున్నీషా, అంగన్వాడీ కార్యకర్త రత్నం పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - హుకుంపేట: గిరిజనులు పండించే కాఫీ, మిరియాలు, పసుపు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, వారి పంటలకు సరైన లాభసాటి ధరకే అమ్ముకోవాలని కలెక్టర్ సుమిత్ కుమార్ రైతులకు సూచించారు. గురువారం మండలంలో గల తాడిగిరి పంచాయతీ ముల్లుమెట్ట గ్రామాన్ని సందర్శించి అక్కడ కాఫీ, మిరియాలు, పసుపు రైతులతో మాట్లాడి వారు అమ్ముతున్న పంటలను పరిశీలించి ధరలను అడిగి తెలుసు కున్నారు. కాఫీ రూ.250 లకు తక్కువ కాకుండా అమ్ముకునే అవకాశం ఉందని, పసుపు, మిరియాలు మంచి రేటు లభించే విధంగా కొనుగోలు దారులను గ్రామానికి పంపిస్తామని హామీ ఇచ్చారు. ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలను పరిశీలించి ఆ స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలను మార్చాలని ఆ శాఖాధి కారులను ఆదేశించారు. నీటి సమస్యపై స్పందిస్తూ గ్రామాన్ని సందర్శించి నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రంజిత్, వైస్ సర్పంచ్ రామారావు, కాఫీ సబ్ అసిస్టెంట్ బాలమనాయుడు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అంటే బాబు..జగన్..పవన్ పార్టీ

కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోచారెడ్డి

విశాలాంధ్ర - పాయకరావుపేట: బీజేపీ అంటే బాబు.. జగన్...పవన్ పార్టీ అని ముగ్గురిలో ఎవరికి ఓటు వేసినా మోదికి ఓట్లు వేసినట్లేనని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జి పోచారెడ్డి రాకేష్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాయకరావుపేట నియోజవకర్గ సమీక్షా సమావేశం నాయకులు జగతా శ్రీనివాస్ అధ్యక్షతన జగతా అప్పారావు కళ్యాణ మండపంలో జరిగింది. చంద్ర బాబు, జగన్మోహన్‌రెడ్డి, పవన్‌కళ్యాణ్ బిజెపికి, నరేంద్రమోడికి బానిసల్లా పనిచేస్తున్నారని విమర్శిం చారు. విభజన చట్టంలోని హామీలు నెరవేర్చక పోయినా, పోలవరం పూర్తి చేయకపోయినా, స్టీల్ ప్లాంట్, ఎల్ఐసి, పోర్టులు కారు చౌకగా అమ్మేసినా, గ్యాస్, పెట్రోల్, డీజిల్, విశాఖ రైల్వే జోన్ ఇవ్వకపోయినా చంద్రబాబు, జగన్, పవన్ నోరు మెదపడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు శ్రీనివాస్, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు జగతా శ్రీనివాస్, తాళ్ళూరి విజయ్‌కుమార్, మోర్త సింహాచలం, వెంక టరమణ, నాయకులు గారా సూ ర్యారావు, పోలవరపు అప్పలరాజు, కర్రి హేమ ంత్, గంగరాజు, బాలు, చక్రి, చిరంజీవి, నాగేశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

విశాలాంధ్ర - మాకవరపాలెం: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. గురు వారం మాకవరపాలెం మండలం రాచపల్లి పంచా యతీ శివారు యరకన్నపాలెం, ధర్మవరం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతీ గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్ల కాలంలో 98 శాతం హామీలను అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రుత్తల సత్యనారాయణ, జెడ్పీటీసీ సత్యవేణి, మండల వైసిపి అధ్యక్షులు రుత్తల వాసు, నాయకులు భద్రాచలం, జమీందార్, పెట్ల దొరబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్లకు డీఏ పెంపుదల

విశాలాంధ్ర - పెందుర్తి : హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్లకు డీఏ పెరుగుతుందని వెల్ఫేర్ అసోసి యేషన్ గౌరవాధ్యక్షుడు చౌదరి అప్పారావు తెలిపారు. పోర్టు అండ్ డిఎల్బిలో పనిచేయుచున్న ఉద్యోగులు, పెన్షనర్లకు క్లాస్ 1, 2 ఉద్యోగులకు 2.4 శాతం, క్లాస్ 3,4 ఉద్యోగులకు 3 శాతం పెరుగుతుందన్నారు. పెన్షనర్లు వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో చౌదరి అప్పారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలపై తీర్మానాలు చేశారు. పోర్ట్ గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్లో పెన్షనర్లకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని, అలాగే రిఫరల్ పేషెంట్లనుండి అదనంగా కార్పొరేట్ ఆసుపత్రులు డబ్బులు వసూలు చేస్తున్నాయని, వాటిని నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈనెల 29న మాధవధారలోని, మాధవ స్వామి కోవెల వద్దగల మామిడి తోటలో పెన్షనర్లు వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం జరుగు తుందని తెలిపారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ సనపల బంగారాజు, ప్రధాన కార్యదర్శి పులి శివప్రకాశరావు, అడ్వైజర్ అన్నపు నారాయణరావు, ట్రెజరర్ గణేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరెడ్డి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

విశాలాంధ్ర - పెదబయలు: మండలం సీత గుంట గ్రామ పంచాయతీకి చెందిన సందడి రాజేష్ ఆశ దంపతులకు జన్మించిన నాలుగు నెలల మగ బిడ్డ బుధవారం పాడేరు ఆరోగ్య కేంద్రంలో వైద్యం పొందుతూ మృతి చెందాడని దీనికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని సీపీఎం మండల కార్యదర్శి కొమ్మ పృథ్వీరాజ్, సిపిఎం ఉపసర్పంచ్ బొండా గంగాధరం అన్నారు. ఎన్నడూ లేని విధంగా గిరిజన ప్రాంతంలో పసిపిల్లలు మృతి చెందుతున్నారని మరోవైపు పాఠశాలల్లో విద్యార్థులు మృతి చెందుతున్నప్పటికీ అధికారులకు పట్టడం లేదన్నారు. రాజేష్ దంపతులకు పుట్టిన నాలుగు నెలల శిశువు కన్న అంతకుముందు అదే దంపతులకు పుట్టిన మగ బిడ్డ మృతి చెందినప్పుడు తమ బిడ్డ ఎందువల్ల చనిపోయారో కారణం చెప్పాలని ఐటిడిఏ పిఓకి గతసారి ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. ఇప్పుడు మరో బిడ్డను కోల్పోయారని అన్నారు. వరుస శిశు మరణాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి వాస్తవాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: సచివాలయ సిబ్బంది విధులు బాధ్యతగా నిర్వర్తించాలని ఎంపీడీవో నగేష్ సూచిం చారు. గురువారం ఇక్కడ మండలంలోని కించుమండ సచివాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరుస్తున్న పలు సంక్షేమ పథకాలను అర్హులైన గిరిజనులకు అందే విధంగా సిబ్బంది వ్యవహరించాలని సూచించారు.

టీడీపీ నుండి వైసీపీలో చేరికలు

విశాలాంధ్ర - వి.మాడుగుల: మండలంలోని ఎల్.పొన్నవోలు గ్రామానికి చెందిన 35 కుటుంబాలు టీడీపీ యువ నాయకులు, వైసీపీ పార్టీ కండువాలు కప్పుకున్నారు. పొన్నవోలు గ్రామ సర్పంచ్ వి.ప్రభాకర్ రాజు (చిన్ని), మాజీ సర్పంచ్ గండి వడాల శ్రీనివాస్, పార్టీ ప్రెసిడెంట్ జోగాడ లక్ష్మణరావు, కన్వీనర్ శ్రీనువాసరావు ఆధ్వర్యంలో ఏదరి ఈశ్వరరావు, టిడిపి మాజీ సర్పంచ్ టిడిపి పార్టీ ప్రెసిడెంట్ సోమరాజు, టిడిపి వార్డ్ మెంబర్ అప్పారావు పాల డైరెక్టర్ మాడ్సి సన్యాసిరావు, కోన నాయుడు, రాము, నూకరాజు, అప్పారావు, ముత్యాల నాయుడు, అప్పలనాయుడు, రాజు, అప్పారావు, అప్పారావు, టిడిపి వార్డ్ మెంబర్ శ్రీను తదితరులు తారువ డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. చేరికల అనంతరం పార్టీలో చేరిన అర్జునరావుకు మండల యువ విభాగం అధ్యక్ష బాధ్యతలను పార్టీ నాయకులు అందజేసారు.

నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ సభ్యుల నియామకం

విశాలాంధ్ర - అచ్యుతాపురం: మండలానికి చెందిన కూండ్రపు అప్పారావు, తనకాల అనంతరావును నియోజకవర్గ వర్కింగ్ కమిటీ సభ్యులుగా ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జ్ పోచారెడ్డి రాకేష్ రెడ్డి నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. నేవీ నిర్వాసితుల సమస్యలపై నిరాహార దీక్షా పోరాటం చేస్తున్న వారికి జనవరి 23వ తేదీన సంఘీభావం తెలపనున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు రుత్తల శ్రీరామమూర్తి, ఎపిసిసి ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీనువాస్ పిసిసి అధ్యక్షులు రుద్రరాజు పాల్గొనన్నట్లు వారు తెలిపారు.

యోగివేమన జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పద్మనాభం: కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో యోగి వేమన జయంతి ఘనంగా నిర్వహించారు. కేజీబీవీ బాలికా అభివృద్ధి అధికారిణి డాక్టర్ కాలేషా బేగం, గణిత శాస్త్ర నిపుణులు సతీష్, ఎన్నారై రాజశేఖర్ యోగి వేమనకు ఘన నివాళులర్పించారు. వేమన పద్యాలను నేర్చుకోవడం, పఠించడం చాలా ముఖ్య మన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

సచివాలయాన్ని సందర్శించిన బెహరా

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 91వ వార్డు పాత గోపాలపట్నం 481 సచివాలయాన్ని జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు సందర్శించారు. సచివాలయం పనితీరును పరిశీలించి సంక్షేమ పథకాలు ఏరకంగా అమలవు తున్నాయి లబ్ధిదారుల నుంచి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో 91వ అధ్యక్షులు గునిశెట్టి శ్రీని వాసరావు, 92వ అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, పిఎస్ రాజు, బల్లంకి వెంకట్రావు, మూర్తి, మండల రాము, నీలాపు శ్రీనివాస్ రెడ్డి, గాంధీ, నరసయ్యమ్మ, ఉష, కుమారి పాల్గొన్నారు.

వైభవంగా ఆర్జిత సేవలు



విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారి ఆర్జిత సేవలు ఘనంగా జరిగాయి. అర్చకులు, వేదపండితులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ స్వర్ణ పుష్పార్చన, గురుడ సేవ, నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు.

కట్టుపాలెం ఘటనపై ఎస్పీ దర్యాప్తు

విశాలాంధ్ర - యలమంచిలి: ఈ నెల 15వ తేదీన యలమంచిలి గ్రామీణ ప్రాంతమైన కట్టుపాలెం రెవెన్యూ పరిధి ఊసల మదుం వద్ద గల కాలువలో ముక్కలుగా పడి ఉన్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహన్ని పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. ఈ కేసు దర్యాప్తులో భాగంగా గురువారం అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమ్ శాలి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ ఎస్.కె.గఫూర్, ఎస్సై కె.సన్ని బాబులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా రీజనల్ ఫొరె న్సిక్ సైన్స్ ల్యాబ్ వారు అత్యాధునిక సాంకేతిక టెక్నాలజీని ఉపయోగించి మిగతా శరీర భాగాలను కూడా కనుగొన్నట్టు రూరల్ ఎస్సై కె.సన్నిబాబు తెలియజేశారు.

ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర - నాతవరం: నాతవరం మండలంలో రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయా లని అనకాపల్లి జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ కరక సత్యనారాయణ డిమాండ్ చేశారు. నాతవరం తహశీల్దార్ కనకరావుకు టిడిపి నేతలతో కలిసి వినతిపత్రం అందజేశారు. స్థానికంగా ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా చోడవరం తదితర ప్రాంతాల్లో గల మిల్లులకు రైతుల ఖర్చులతో తరలి ంచడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, తాండవ ప్రాజెక్టు మాజీ చైర్మన్ పారుపల్లి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

నూతన అటవీ పరిరక్షణ నియమాలతో నష్టం

విశాలాంధ్ర - జికెవీధి: నూతన అటవీ పరిరక్షణ నియమాలు - 2022 వలన గిరిజన ప్రజలకు, గిరిజన ప్రాంతానికి తీవ్ర నష్టం జరుగుతుందని భారతీయ ఆదివాసుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గడుతూరి రాంగోపాల్ వాపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ అటవీ పరిరక్షణ నియమాలు-2003(ఫారెస్ట్ కన్జర్వేషన్ యాక్టు)లో అనేక మార్పులు చేసిందన్నారు. దేశంలో అటవీ విస్తీర్ణం 22.77శాతం ఉందని, ఈ నూతన అటవీ పరిరక్షణ నియమాలు మైనింగ్ వర్గాలకు అనుకూలంగా ఉందన్నారు. దీనిపై గిరిజన ప్రజలలో అవగాహన తీసుకుని వచ్చి దీనిని వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు.

సంక్షేమ పథకాల అమలులో సరికొత్త రికార్డు

ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

విశాలాంధ్ర - పాడేరు: సంక్షేమ పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త రికార్డు సృష్టించిందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. గురువారం పాడేరు మండలం ఐనాడ గ్రామ సచివాలయం పరిధిలో గుడ్డిబందలు, నేరెళ్ళ గుణగుమ్మి, తోటగురు, గిన్నిగరువు, బలమాలు, జంగిడిపల్లి, పూతిక గరవు, పెద్ద పాలం, గుల్లిపల్లి, వంటర్లపాడు, కొండంగిపుట్టు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. 126 గడపలను సందర్శించి పథకాలపై ఆరా తీశారు. అర్హత ప్రామాణికంగా ప్రభుత్వ పథకాల అందించడం చరిత్రలో ఎప్పుడు చూడలేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబెర్ డాక్టర్ తమ్మర్భ నరసింగరావు, స్థానిక సర్పంచ్ జిలుగు పోయిన బీమాలమ్మ, స్థానిక ఎంపిటిసి తూపురు ఎర్రయమ్మ, మండల అధ్యక్షులు సీదరి రాంబాబు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 649/2022

Between :
Grandhi Kameswara Rao ...Plaintiff
And
M/s. Sunlok Infra Pvt. Limited,
Rep. by its Managing Director:
Bommareddy Sunil Kanth Reddy
and another ...Defendands

SUMMONS

To,
Defendant No.2 :
M/s. Sunlok Infra Pvt. Limited, Rep. by its Authorized Signatory, Sri Chiranjeevi Koti Venkata Subba Raju, S/o. Late Rama Krishnam Raju, Hindu, aged about 48 years,R/at D.No.50-121-22/1, B.S. Layout, Seethammadhara, Visakhapatnam-530013.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you and another for recovery of suit amount and with subsequent interest and other reliefs and the suit stands posted to **06-02-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **06-02-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
J. SURESH CHANDRA REDDY & R.V.A.N.A. KISHORE
Advocates
Visakhapatnam-17. **Cell: 9848159026**

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

మట్టి అక్రమ తవ్వకాలపై దాడులు

విశాలాంధ్ర - మాకవరపాలెం: అక్రమంగా మట్టిని తరలిస్తున్న 11 ట్రాక్టర్లు, ఒక పొక్లెయిన్‌ను గనులశాఖ అధికారులు సీజ్ చేశారు. మండలంలోని భీమబోయినపాలెం రెవెన్యూలోని గండిపేట సమీపంలో మట్టిని తవ్వి తరలిస్తున్నట్టు గనులశాఖ అధికారులకు ముందుగా సమాచారం అందింది. ఈ నేపధ్యంలో బుధవారం సాయంత్రం గనులశాఖ అనకాపల్లి ఏడి రవివర్మ ఆధ్వర్యంలో దాడి చేశారు. ఈ దాడిలో 11 ట్రాక్టర్లు, ఒక పొక్లెయిన్‌ను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేశారు. అనంతరం ఈ వాహనాలను పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఏడి మాట్లాడుతూ అనుమతులు లేకుండా మట్టి, గ్రావెల్, ఇసుక తవ్వకాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

20 నుంచి ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం



విశాలాంధ్ర - నాతవరం: ఈ నెల 20 నుంచి నాతవరం మండలంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20న సాయంత్రం 4 గంటలకు మన్యపురట్ల గ్రామంలో, అదే రోజు రాత్రి 7 గంటలకు ఏపిపురం గ్రామం, రాత్రి 8 గంటలకు గన్నవరం గ్రామంలో నిర్వహి ంచడం జరుగుతుందన్నారు. 21న సాయంత్రం 5 గంటలకు వెదురుపల్లి, 7 గంటలకు పెదగొలుగొండపేట గ్రామాల్లో నిర్వహిస్తా రన్నారు. 22న సాయంత్రం 5 గంటలకు పి.జగ్గంపేట గ్రామంలో, అదే రోజు రాత్రి 7 గంటలకు పికె.గూడెం గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

వేములవలసలో సర్వే పూర్తి చేయాలి

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలోని వేములవలస రెవెన్యూ పరిధిలోని ఈనెల 21 శనివారం నాటికి భూమి రీ సర్వే పనులు పూర్తి చేయాలని అధికారులు తెలిపారు. వేములవలసలో ఈరోజు నుండి శనివారం వరకు నాలుగు బృందాలుగా సర్వే నిర్వహిస్తున్నామని సర్వేర్ డీటీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ బృందంలో ఎన్‌హెచ్ అధికారులు రమేష్, సర్వేయర్లు సత్యనారాయణ, గణేష్, వీఆర్వోలు లక్ష్మి, అప్పారావు, కృష్ణవేణి తదితరులు సర్వేలో పాల్గొన్నారు.

రంజిత్ కుమార్ (కన్నయ్య) విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - నర్సీపట్నం: మున్సిపాలిటీలోని శారదా నగర్ 16వ వార్డు కౌన్సిలర్ వీరమాచినేని జగదీశ్వరి శ్రీనివాస్ దంపతుల కుమారుడు వీరమాచినేని రంజిత్ కుమార్ (కన్నయ్య) గత ఏడాది ఆకస్మికంగా మృతి చెందడంతో అతని విగ్రహాన్ని గొలుగొండ మండలం కరక గ్రామంలో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, మాజీ మంత్రి వసుపులేటి బాలరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విగ్రహావిష్కరణ చేసి వీరమాచినేని కుటుంబంతో వారుకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ తల్లిదండ్రులైన జగదీశ్వరి శ్రీనివాసుల కు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు నాలుగు మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

సామవేదం బాలసుబ్రమణ్యంకు డాక్టరేట్

విశాలాంధ్ర - పద్మనాభం: మండలంలోని మద్ది గ్రామానికి చెందిన సామవేదం సుబ్రహ్మణ్యం జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి, ప్రాంతీయ స్థాయిలో పలు రంగస్థలం నాటకాలు వేసి పలు అవార్డులను సొంతం చేసుకున్నారు. ఆయన పురోహితులుగా, పౌరాణిక రంగస్థల నటుడిగా అనుభవం వుంది. ఆంధ్ర తెలంగాణ ఒరిస్సా రాష్ట్రంలో నలుమూలలో నాలుగువేల ప్రదర్శనలు సుమారు 500 పరిషత్తులలో పోటీలో పాల్గొనడం 20కి పైగా పలు విభిన్న పాత్ర ప్రదర్శన ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు కైవసం చేసుకున్నారు. పలు సన్మానాలు పొందిన వీరికి ఆసియా వేదిక్ కల్చర్ రీఛార్జ్ యూనివర్సిటీ యూఎస్ఏ స్ఫూర్తి సర్వీస్ సొసైటీ లిమిటెడ్ ఇండియా వారు ప్రతిభను గుర్తించి గౌరవ డాక్టరేట్ అవార్డును తెలంగాణ రాష్ట్ర సరస్వతి భవన్ అబిడ్స్ హైదరాబాదు నందు ఫిబ్రవరి 4వ తేదీన అందుకోనున్నారు.

వైభవంగా కనకమహాలక్ష్మీ అమ్మవారి ఉత్సవం



విశాలాంధ్ర - యలమంచిలి: పట్టణ ధర్మవరం వీధిలో కొలువైయున్న శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని గురువారం అంగరంగ వైభ వంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకు నేందుకు తెల్లవారుజామున నుండే భక్తులు క్యూ కట్టారు. నియోజకవర్గ ఎమ్మెల్యే యు.వి.రమణ మూర్తి రాజు (కన్నబాబు), డీఎస్పీ శ్రీనివాసరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు టిడిపి నాయకులు పప్పల చలపతిరావు, ఎంపీపీ బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అరేపు గుప్తా, పట్టణ వైసీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర, మున్సిపల్ కౌన్సిలర్లు మరిసీశ్వర రావు, సంతోష్, వెంకట్, సత్తిబాబు, జనసేన నియోజకవర్గ ఇంఛార్జ్ సుందరపు విజయ్ కుమార్, వైసీపీ నాయకులు పిల్లా త్రినాథ్, లక్ష్మణ్, కమిటీ సభ్యులు కొఠారు సాంబశివరావు, కొఠారు కొండ బాబు, టివిఎస్ నాగేశ్వరరావు, ఎ బి ఎల్ రాజు, కొఠారు శ్రీను, మురళీ, కొఠారు ఈశ్వరరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సిఐ ఎస్ కె గఫూర్ ఆధ్వర్యంలో సుమారు 90 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించి భక్తు లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ తీర్థ మహోత్సవంలో భాగంగా బేబీ క్యాటరింగ్ ఆధ్వర్యంలో సుమారు రూ.3 లక్షల రూపాయలతో మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఐఐటీ తిరుపతితో కింద్రిల్ ఇండియా ఒప్పందం

విశాలాంధ్ర/విశాఖపట్నం: ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సర్వీసెస్ ప్రొవైడర్ కింద్రిల్ ఇండియా భారతదేశంలోని ప్రముఖ సాంకేతిక సంస్థలలో ఒకట్కైన ఐఐటీ తిరుపతితో ఒక ఒప్పందానికి వచ్చింది ఏఐ-ఎనేబుల్డ్ 3డీ ప్రింటింగ్ టెక్నాలజీలో పరిశోధన, జ్ఞానాన్ని పంచుకోవడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పురోగతి అభివృద్ధి కోసం సహకారాన్ని ప్రకటించింది. ఏఐ ఆధారిత 3డీ ప్రింటింగ్ టెక్నాలజీలో పురోగతి అభివృద్ధి తయారీలో సంక్లిష్ట ఉత్పత్తుల కోసం ఖర్చుతో కూడుకున్న 3డీ నమూనాలను త్వరగా అభివృద్ధి చేయడంపై ఈ ఒప్పందం దృష్టి పెడుతుంది. భారీ ఉత్పత్తికి ముందు డిజైన్ సమస్యలను పరిష్కరించడానికి ఇది దోహదం చేస్తుంది. డిజిటల్ పరివర్తన పెరుగుతున్న కొద్దీ, స్మార్ట్ తయారీలో నైపుణ్యాలు మరియు సామర్థ్యాలకు డిమాండ్ పెరుగుతోంది. ఇది 3డీ ప్రింటింగ్‌లో ఐఐటీ తిరుపతి డొమైన్ పరిజ్ఞానాన్ని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో కింద్రిల్ ఇండియా గ్లోబల్ నైపుణ్యంతో మిళితం చేస్తుంది.

ఫ్లిప్‌కార్ట్ రిపబ్లిక్ డే స్పెషల్

విశాలాంధ్ర/విశాఖపట్నం: స్వదేశీ ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ డిజిటల్ బీ2బీ మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ దాని సభ్యుల కోసం రిపబ్లిక్ డే స్పెషల్‌ను ప్రారంభించింది. 'మునాఫ్ కీ పెరేడ్' అనే థీమ్‌తో, ఆఫర్ వ్యవధిలో విస్తృత మైన ఉత్పత్తుల ఎంపికపై మునుపెన్నడూ చూడని డీల్‌లతో సభ్యుల లాభాలు, పొదుపులను పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈవెంట్ జనవరి 19 - 26, 2023 నుండి ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ ఫిజికల్ స్టోర్‌లు, ఆన్‌లైన్ ఛానెల్‌లలో ప్రత్యక్ష ప్రసారమవుతుంది. అధిక లాభాలు, మరింత పొదుపులను అందించడంపై దృష్టి సారించి ఈ జాతీయ మెగా ఈవెంట్ వివిధ ఆకర్షణీయమైన ఆఫర్‌లు, డీల్‌లతో నిర్వహించబడిరది. ఇందులో '74 రిపబ్లిక్ డీల్స్', 'బ్రాండ్ బిల్ బస్టర్స్', మరిన్నింటిని వాక్-ఇన్, ఆన్‌లైన్ సభ్యుల కోసం ప్రత్యేకంగా రూపొందించినట్లు ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్ బిజినెస్ హెడ్ కోటేశ్వర్ ఎల్ ఎన్ తెలిపారు.

పట్టుబడితే ఏడేళ్లు జైలుకే

విశాలాంధ్ర - కొయ్యూరు: ఆపరేషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా నాటుసారా స్థావరాలపై కొయ్యూరు పోలీసులు దాడులు నిర్వహించి మూడు వేల లీటర్ల బెల్లం పులుపును, 20 లీటర్ల నాటు సారా ధ్వంసం చేశారు. నాటుసారా నిర్మూలన చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేర కొయ్యూరు సీఐ స్వామినాయుడు ఆధ్వర్యంలో కొయ్యూరు ఎస్సై రాజారావు, సిబ్బంది ఏపీఎస్పీ మహిళా పోలీసులతో కలిసి నాటుసారా స్థావరాలపై దాడులు నిర్వహించారు. మండలంలోని సురేంద్రపాలెం గ్రామ శివారులో నాటుసారా తయారీ క్రయవిక్రయాలు జరుగుతున్నాయన్న ముందస్తు సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 3 వేల లీటర్ల బెల్లం పులుపును వంట సామాగ్రిని డ్రమ్ములను ధ్వంసం చేశారు.

కలెక్టర్ నిధులతో పర్యాటక ప్రదేశాలు శుద్ధికరణ

విశాలాంధ్ర - మారేడుమిల్లి: అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి పర్యాటక ప్రదేశాలు సంక్రాంతి సెలవులు కారణంగా పర్యాటక ప్రదేశాలు ప్లాస్టిక్, చెత్తాచెదారాలతో నిండిపోవడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అటవీ శాఖ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది కలిసి గురువారం మారేడుమిల్లి నుండి జలతరంగని, అమృతధార వాటర్ఫాల్ వరకు సుమారు 15 కిలోమీటర్ల మేరకు ప్లాస్టిక్, వ్యర్ధాలు తొలగించడం జరిగిందని సబ్ డి ఎఫ్ ఓ ఎస్.భరణి ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యాటకులు పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని, సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ ద్వారా పంచాయతీ సిబ్బందికి మారేడుమిల్లి దగ్గర్లో అప్పజెప్పడం జరిగిందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ ఎం కరుణాకర్, ఎఫ్ ఎస్ ఓ ఎస్ అశ్విని కుమార్, కోఆర్డినేటర్ ఏ వీరబాబు, సి బి టీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇద్దరు పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య...



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ నగరంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కంచరపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో ఓల్డ్ రామారావు హాస్పిటల్ సమీపంలో జరిగిన ఘటనలో ఇద్దరు పిల్లలు ను చంపి తండ్రి ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలానికి కంచరపాలెం పోలీసులు చేరుకొని విచారణ ప్రారంభించారు. కుటుంబ సమస్యలు నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్నారా లేదా ఇతర తగాదాలు ఉన్నాయా లేక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడ్డారు అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

1.7 బిలియన్ ఉత్పత్తులను రవాణా చేసిన ఉడాన్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అతిపెద్ద బీ2బీ ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్ ఉడాన్ నేడు తాము 2022 సంవత్సరంలో 22 మిలియన్ ఆర్డర్ల అవసరాలను తీరుస్తూ 1.7 బిలియన్ ఉత్పత్తులను రవాణా చేసినట్లు వెల్లడించింది. ఈ ఆర్డర్లను 1200 పట్టణాలు నగరాలలో 12500కు పైగా పిన్‌కోడ్‌లకు చేరవేసినట్లు వెల్లడించింది. నిత్యావసరాల విభాగం కింద 9 లక్షల టన్నుల ఉత్పత్తులను ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా డెలివరీ చేశామని, ఉడాన్ ద్వారా 2.5 మిలియన్ ఆర్డర్ల అవసరాలను తీరుస్తూ 131 మిలియన్ ఉత్పత్తులను ఎలక్ట్రానిక్స్, జనరల్ మర్చండైజ్, లైఫ్‌స్టైల్ విభాగాలలో రవాణా చేశామని వెల్లడించింది. ఈ కాలంలో 586 మంది విక్రేతలు ఒక కోటి రూపాయల వ్యాపారం చేస్తే, 174 మంది విక్రేతలు 2 కోట్ల రూపాయల రూపాయల విలువైన వ్యాపారం చేసినట్లు వెల్లడించింది.

విశ్వబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తా

ఐటీ శాఖ మంత్రి అమర్నాథ్

విశాలాంధ్ర - పెందుర్తి : విశ్వబ్రాహ్మణుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్ఠికి తీసుకువెళతానని ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ హామీ ఇచ్చారు. గురువారం మంత్రి క్యాంపు కార్యాలయంలో జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి విశ్వబ్రాహ్మణులకు అన్ని విధాలుగా న్యాయం జరిగేటట్లు చూస్తానని స్పష్టం చేసారు. పంచ వృత్తుల వారికి ప్రభుత్వం తరపు నుంచి అందాల్సిన సహాయం కొరకు కృషి చేస్తానన్నారు. అనంతరం విశ్వబ్రాహ్మణ నూతన క్యాలెండర్‌ను మంత్రి అమర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శివకోటి శ్రీనివాసురావు, మహిళా అధ్యక్షురాలు అనుపోజు సీతామహాలక్ష్మి, కోశాధికారి చంటిబాబు, సీనియర్ జర్నలిస్టు కాకమాని వేణు, ఉపాధ్యక్షులు అప్పలరాజు, రాయల లక్ష్మణరావు, గుత్తికొండ గంగాధరం, బందరు శివప్రసాదు పాల్గొన్నారు.

అవంతిలో సైబర్ సెక్యూరిటీపై వర్క్‌షాపు

విశాలాంధ్ర - మాకవరపాలెం: స్థానిక అవంతి కళాశాలలో గురువారం సైబర్ సెక్యూరిటీపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సైంటిస్ట్ నరసింహారావు మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ మన జీవితంలో భాగమయ్యాయని, దీన్ని అదునుగా చూసుకొని కొంత మంది నేరగాళ్లు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. మన వ్యక్తిగత సమాచారాన్ని మనకు తెలియకుండా దొంగలించడం దీని వల్ల మనకు ఆస్తి నష్టం, పరువు నష్టం కలుగుతుందన్నారు. ఈ నేరాలను అరకట్టడానికి వినియోగదారులకు అవగాహన ముఖ్యమని అందుకు గాను మనం ఉపయోగించే పరికరాల్లో భద్రతా పరమైన సహజ లక్షణాలు చాలా ఉన్నాయని, వాటిని ఉపయోగించడం కోసం మనం సైబర్ నేరాల నుండి బయటపడవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.మోహన్‌రావు, నరసింహరావు కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌రావు శాలువ మెమెంటో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, ఏఒ డానియల్‌రాజు, 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

20న జెట్ ఫ్రైట్ లాజిస్టిక్స్ రైట్స్ ఇష్యూ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రముఖ సాంకేతిక ఆధారిత సరుకు రవాణా సంస్థలలో ఒకటైన జెట్ ఫ్రైట్ లాజిస్టిక్స్ లిమిటెడ్ రూ.37.70 కోట్ల రైట్స్ ఇష్యూను ప్రారంభిస్తున్నట్టు జెట్ ఫ్రైట్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రిచర్డ్ థెక్ నాథ్ చెప్పారు. గోదాముల కొనుగోలు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలను తీర్చుకోవడం, కొత్త ప్రాంతాల్లోకి ప్రవేశించడం, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలతో సహా కంపెనీ విస్తరణ ప్రణాళికల కోసం ఈ నిధులను ఉపయోగించాలని కంపెనీ యోచిస్తోందన్నారు. రైట్స్ ఎన్‌టైటిల్‌మెంట్ కోసం అర్హులైన ఈక్విటీ వాటాదారులను నిర్ణయించేందుకు కంపెనీ జనవరి 11 ను రికార్డు తేదీగా నిర్ణయించిందని,%వి% కంపెనీ రైట్స్ ఇష్యూ ధర ఒక్కో షేరుకు రూ.16.25గా ఉందన్నారు. జనవరి 20న ప్రారంభమయ్యే రైట్స్ ఇష్యూ జనవరి 31న ముగుస్తుందని, రైట్స్ ఎన్‌టైటిల్‌మెంట్‌ను మార్కెట్ రినన్సియేషన్ చేయడానికి చివరి తేదీ 2023 జనవరి 25 అని రూ.5 ముఖ విలువ కలిగిన 2,32,01,892 పుల్లీ పెయిడ్ అప్ ఈక్విటీ షేర్లను ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.16.25 ఇష్యూ ధర (ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.11.25 ప్రీమియంతో కలిపి) రూ.37.70 కోట్లతో జారీ చేయనుందని చెప్పారు.

నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీలే తప్ప పార్టీ పదవుల్లేవు

కాంగ్రెస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు పోచారెడ్డి

విశాలాంధ్ర - పాయకరావుపేట: జిల్లా, నియోజవకర్గ స్థాయిలో కాంగ్రెస్ పార్టీలో ఎటువంటి పదవులు లేవని ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంటు, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జి పోచారెడ్డి రాకేష్‌రెడ్డి అన్నారు. ఇప్పటివరకు ఉన్న పదవులు అన్ని రద్దు చేసినట్లు తెలిపారు. నియోజవకర్గ స్థాయిలో పాయకరావుపేట మండలానికి చెందిన జగతా శ్రీనివాస్, తాళ్లూరి విజయ్‌కుమార్, వెంకటరమణ, మోర్త సింహాచలం, నక్కపల్లి మండలానికి చెందిన ఎన్ఎస్‌వి సత్యనారాయణ, కోటవురట్ల మండలానికి చెందిన నూకరాజు కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులుగా నియమిస్తున్నట్లు తెలిపారు. కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో మాత్రమే పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన పాదయాత్ర ఈనెల 30తో ముగుస్తుందని, దీనికి సంఘీభావంగా పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు జిల్లా, నియోజవర్గ, మండల, గ్రామ స్థాయిలో ఇంటింటికి తిరుగుతూ పాదయాత్రులు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొడ్డు శ్రీనివాస్, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యోగి వేమనకు ఘన నివాళి

విశాలాంధ్ర - పాడేరు: యోగి వేమన జయంతి సంధ్బంగా ఐటిడిఎ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి విఎస్ ప్రభాకర్, గిరిజన సంక్షేమ శాఖ డి.డి. ఐ.కొండలరావు గురువారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పరిపాలన అధికార హేమలత, ఐటిడిఎ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

విశాఖను సుందర నగరంగా తీర్చిదిద్దాలి

టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - విశాఖ : విశాఖను సుందర నగరంగా తీర్చిదిద్దాలని తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. గురువారం ఉదయం కైలాసగిరి కొండపై పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖకు మణిహారమైన కైలాసగిరిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాల కనుగుణంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఆర్.కె.బీచ్ నుండి ఋషికొండ వరకు సుమారు 12 కిలోమీటర్ల బీచ్ తీర ప్రాంతాన్ని పర్యాటకుల్ని ఆకర్షించే విధంగా తీర్చి దిద్దుతున్నామన్నారు. పర్యాటకులకు భద్రత కల్పించడంలో భాగంగా సుమారు 38 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసామన్నారు. సముద్రపు ఒడ్డున ఆర్.కె.బీచ్ నుండి ఋషికొండ వరకు విద్యుదీకరణ ఏర్పాటు జరుగుతోందన్నారు. మార్చి 3, 4 తేదీలలో పారిశ్రామికవేత్తలతో జరగబోయే గ్లోబల్ సమ్మిట్, మార్చి 28,29 తేదీలలో నిర్వహించబోయే జి.20 సదస్సుకు వివిధ దేశాల నుండి హాజరవుతున్న ఆహూతులను అలరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యాటకులకు వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జనవరి 26 నుండి ప్లాస్టిక్ నిషేధించడంలో భాగంగా నగరంలో ప్లాస్టిక్ తో కవర్లు, బ్యానర్లు తయారు చేయడం, వినియోగించడం, నిషేధించామని, ప్రజలు వినియోగించ కూడదన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఎ.మల్లికార్జున, జీవిఎంసి కమిషనర్ పి.రాజాబాబు, వి ఎం ఆర్ డి ఏ చైర్ పర్సన్ అక్కరమాని విజయ నిర్మల, శాసనమండలి సభ్యులు వంశీ క్రిష్ణ శ్రీనివాస్, వి ఎం ఆర్ డి ఏ కార్యదర్శి టి.వేణుగోపాల్, సీఈ పి.శివ ప్రసాదరాజు, ఎస్ ఈ వి.భవానీశంకర్, ఈఈ తాతాజీ, డిఎఫ్ఓ శాంతి స్వరూప్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

హౌసింగ్ ఏఈపై వైస్ ఎంపీపీ ఆగ్రహం

విశాలాంధ్ర - రావికమతం: గృహ నిర్మాణ శాఖ ఏఈ రామచంద్రరావు పనితీరు పట్ల వైస్ ఎంపీపీ దంట్ల వెంకటరమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఎంపీపీ పైలరాజు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశము జరిగింది. ఈ సమావేశానికి రోడ్లు భవనాలు, స్త్రీ శిశు సంక్షేమం, రాష్ట్ర రోడ్డు రవాణా, సాంఘిక సంక్షేమం, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్, పరిశ్రమలు, ఉద్యానవనం, తూనికలు కొలతలు, హార్టికల్చర్ సెరికల్చరు, కొత్తకోట హెల్త్ తదితర శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు అందరూ దుమ్మా కొట్టడంపై సభ్యులు పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా శాఖలకు సంబంధించిన సమాచారం ఎవరు ఇస్తారని సభ్యులందరూ సర్పంచులు గణేష్, బి.సన్యాసినాయుడు, జి.గణేష్ పలువురు సభ్యులు ప్రశ్నించగా దానికి ఎంపీడీవో వెంకన్న బాబు సమాధానం ఇస్తూ ఎవరైతే సమావేశానికి హాజరు కాలేదో వారందరి తాలూకా వివరాలను సంబంధిత శాఖల అధికారులకు, జిల్లా కలెక్టర్కు సమర్పించడం జరుగుతుందని ఆయన సమాధానమిచ్చారు.

దీంతో సమావేశం తూతూ మంత్రంగా మమ అనిపించారు. గృహ నిర్మాణ శాఖ ఏఈ కొత్తగా ఎవరికి ఇల్లులు ఇవ్వటం లేదని అలాగే కట్టిన ఇల్లులకు బిల్లులు కూడా ఇవ్వటం లేదని, ఇంజనీరింగ్ అసిస్టెంట్లను బిల్లులు పెట్టవద్దని వారికి హుకుం జారీ చేస్తున్నారని అందువలనే వాళ్ళు బిల్లు పెట్టడం లేదని దీని కారణంగా మండలంలో గృహ నిర్మాణ శాఖ పనులు నత్తనడకన సాగుతున్నాయని, దీని వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని సభ్యులు పలువురు దుయ్యబట్టారు. అదేవిధంగా సివిల్ సప్లై ద్వారా వచ్చే సరుకులు కొత్త సరుకులను ప్రభుత్వం పంపిస్తున్నప్పటికీ ప్రజాపతినిధులుగా తమకు తెలియకుండా సరుకులు ఇవ్వడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సివిల్ సప్లై ద్వారా వచ్చే సరుకులను ఏ నెలలో ఏ సరుకులు వస్తే అవి ముందుగా సర్పంచ్లకు, ఎంపీటీసీలకు గ్రామస్థాయిలో డీలర్స్ ద్వారా తెలియపరచాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్ర మంలో కవ గుంట సర్పంచ్ సూర్య కుమార్, వరహాలు, ఏఈ సుమతి, ఎంపీడీవో వెంకన్న బాబు, వైస్ ఎంపీపీ దంట్ల వెంకటరమణ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, దేవా తదితరులు పాల్గొన్నారు.

రైస్ పుల్లింగ్ కేసును ఛేదించిన చింతపల్లి పోలీసులు

పురాతన నాణేలు ఉన్నాయంటూ ప్రజలను మోసగిస్తున్న ముఠా గుట్టు రట్టు

విశాలాంధ్ర - చింతపల్లి: రైస్ పుల్లింగ్ పేరుతో మాయ మాటలు చెప్పి అమాయక ప్రజలను మోసగించి సొమ్ము చేసుకుంటున్న ఘరానా మోసాన్ని చింతపల్లి పోలీసులు 22 గంటలు కాకముందే చేదించారు. ఈ ఘరానా మోసానికి తెగబడిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి నుంచి మూడు కార్లు, 5 సెల్ ఫోన్లు, ఒక పురాతన కాయిన్, కత్తి, 7,87,500 నగదు స్వాధీనం చేసుకుని వారిపై డికాయిట్ కేసు నమోదు చేసి ముగ్గురిని అరెస్టు చేశామని ఏఎస్పి ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఏ ఎస్ పి అందించిన వివరాల ప్రకారం అరకు వేలి మండలం చినలబుడు పంచాయతీ మాల సింగారం గ్రామానికి చెందిన వంతల పూర్ణ, వంతల బాజీ నూరుద్దీన్, వంతల మనోజ్, పొట్టి రామదాసు, ప్రమోద్ లతోపాటు చింతపల్లి మండలం లోతుగెడ్డ పంచాయతీ తుర్తుంపాడు గ్రామానికి చెందిన కొర్ర ప్రేమ్ కుమార్ ద్వారా పురాతన నాణేలు కొనుగోలు చేసి ప్రైవేటు కంపెనీలకు అమ్మడం వలన కోట్లాది రూపాయలు అర్జించవచ్చునని మోసగిస్తున్న ముఠా గుట్టును స్థానిక పోలీసులు రట్టు చేశారు. గత నెల 16న తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట మండలం మన్యం వారిపాలెం గ్రామానికి చెందిన కుసిరెడ్డి రాజేశ్వరరావు, చిన్న అప్పారావు వసంత కుమార్ లను పురాతన నాణేలు అమ్ముతామని నమ్మబలికి ఆ ముగ్గుర్ని మండలంలోని తుర్తుంపాడు లో గల ప్రేమ్ కుమార్ ఇంటికి.8 లక్షల నగదు తీసుకురావడం జరిగిందన్నారు. 8 లక్షల నగదు విషయాన్ని ప్రేమ కుమార్, వంతల పూర్ణ చెంతకు చేరవేయడంతో పూర్ణ పథకం ప్రకారం బృందం లోని సభ్యులు మనోజ్, ప్రమోద్, బుజ్జి కలిసి ఏపీ 39 డిఈ 2275 గల కారులో లోతుగడ్డ జంక్షన్ చేరుకున్నారన్నారు. అదేవిధంగా మనోజ్, ప్రమోదులు పోలీస్ యూనిఫామ్ ప్యాంట్లు ధరించి, పూర్ణ, పొట్టి రామదాసులు ఏపీ 35 ఏబి 7272 కారులో ప్రేమ్ కుమార్ ఇంటికి చేరుకున్నారన్నారు. అక్కడి నుంచి ప్రేమ్ కుమార్ పొట్టి రామదాసు ఏపీ 31 ఏడి 2220, కారులో అదేవిధంగా పూర్ణ ఏపీ 35 ఏబి 7272 కార్లలో నాణెములను కొనుక్కోవడానికి వచ్చినటువంటి ముగ్గురు కలిసి లోతుగెడ్డ వైపు వెళ్లారన్నారు. కొంత దూరం వెళ్లేటప్పటికీ పోలీస్ దుస్తుల్లో ఉన్నటువంటి ముగ్గురు నాణెం కొనుక్కోవడం వచ్చిన వారి కారును అటకాయించి తాము పోలీసులమని కారుకు సంబంధించిన పత్రాలు చూపించాలని అడుగుతూ పత్రాలు చూపించే సమయానికి మిగిలిన ముగ్గురు కారు వద్దకు చేరుకొని కారును చుట్టుముట్టి మీ వద్ద ఉన్న నగదు తమకు ఇవ్వకపోతే చంపేస్తామని కత్తి చూపి బెదిరించి వారి వద్దనున్న నగదు బ్యాగును లాక్కొని పారిపోయారని, నాణెములు కొనుగోలు చేసేందుకు వచ్చిన ముగ్గురు వ్యక్తులు వెంటపడకుండా కారు తాళాలు లాక్కుని తుప్పల్లోకి పారేయడంతో ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఈనెల 18 న కసిరెడ్డి రాజేశ్వరరావు తమకు ఫిర్యాదు చేశారని, దీనిపై పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్: 04/2023 యూ/ఎస్ 395, 397,419,170,120(బి) ఆర్/డబ్ల్యూ 149 ఐపిసి సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా, ఆ నగదు పంచుకునే క్రమంలో ఉన్న నేరస్తులను ముందస్తు సమాచారం మేరకు ఎస్సై లు, అరుణ్ కిరణ్, వెంకట్రావు ల ఆధ్వర్యంలో తమ సిబ్బంది మాటు వేసి అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బియెక్స్ పోలీస్ దుర్గాప్రసాద్, స్థానిక ఏఎస్ఐలు ధర్మన్న దాసు, సిబ్బంది పాల్గొన్నారు.